# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 19 డిసెంబరు, 2025 | పేజీలు :08




## ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి

# కరీంనగర్

### రాష్ట్ర ఎన్నికల సంఘం అభినందన

**ప్రజాపక్షం/కరీంనగర్:**మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తిచేసిన మొదటి జిల్లాగా కరీంనగర్ నిలిచింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల సంఘం పేర్కొంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తం మూడు దశల్లో అన్ని జిల్లాల కంటే ముందుగా ఎన్నికల ప్రక్రియ ను పూర్తి చేసిన జిల్లాగా కరీంనగర్ నిలిచి నందుకు గాను జిల్లా కలెక్టర్ తో బాటు ఎన్నికల యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది. జిల్లాలో ఈనెల 11, 14, 17 తేదీల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 11న గంగాధర, చొప్పదండి, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నిర్వహించిన పోలింగ్ 81.42 శాతం నమోదయింది. రెండో విడతలో ఈనెల 14న చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాలకు పోలింగ్ నిర్వహించగా 86.58 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, వి సైదాపూర్ మండలాలకు పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగగా 86.42 శాతం పోలింగ్ నమోదయింది. అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లును, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను కలెక్టర్ అభినందించారు.

## 'రామగుండం'లో పనులు

# వేగంగా పూర్తి



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక పరిధిలో చేపడ్తున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన నగర పరిధిలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖనిలోని సమ్మక్క, సారాలమ్మ గద్దెలు, స్మశానవాటిక, అశోక్‌నగర్‌లోని గర్ల్స్ హైస్కూల్, గౌతమ్‌నగర్‌లోని అండర్‌గ్రౌండ్ డ్రైనెజ్, రామగుండం చౌరస్తా వద్ద నిర్మిస్తున్న ఆర్.అండ్.బి. రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపడ్తున్న పనులను నగరపాలక అధికారులు ఎప్పటికపుడూ సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలన్నారు. గోదావరిఖని నది ఒడ్డున స్మశానవాటిక అభివృద్ధి కోసం డిపిఆర్‌ను తయారు చేయాలని సూచించారు. గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, డిజైన్ ప్రకారం అభివృద్ధి పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. గౌతమ్‌నగర్ వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు, రామగుండం చౌరస్తా వద్ద రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌జి1 జీఎం డి.లలిత్‌కుమార్, అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, ఈఈ రామన్, గురువీర, పలువురు అధికారులు పాల్గొన్నారు

# పోలీసుల లెక్కలో కోత..
# బాధితుల కన్నీరు వృథానేనా..?

### జైతాపూర్ చోరీ కేసులో విస్తుపోయే నిజాలు
### రూ.8.5లక్షల చోరీని రూ.1.74లక్షలుగా చూపిన పోలీసులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**దొంగలు పడి సర్వం దోచుకెళ్లారని బాధితులు లబోదిబోమంటుంటే.. పోలీసులు మాత్రం జరిగిన నష్టాన్ని కంటితుడుపుగా చూపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన భారీ చోరి ఉదంతం ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది. బాధితుల ఫిర్యాదు చేసిన మొత్తానికి పోలీసులు మీడియాకు విడుదల చేసిన లెక్కలకు పొంతన లేకపోవడంతో అసలు ఏం జరుగుతోంది..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**అసలు ఏం జరిగింది...?**

జైతాపూర్ గ్రామంలోని ఒక ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి భారీ మొత్తంలో నగదు, బంగారు, బెండి ఆభరణాలతో పాటు ఇంటి సామాగ్రిని సైతం ఎత్తుకెళ్లారు. ఈ నెల 11వ తేదిన ఈ చోరీ వెలుగులోకి రాగా, భాధితులు వెంటనే ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం చోరికి గురైన ఆస్తుల వివరాలు బంగారాం 2.5తులాల చైను, 8గ్రాముల పుస్తెలు, 1.2తులాల ఉంగరం, 8గ్రాముల ల్యాకెట్ మొత్తం 5.3తులాల బంగారం ఉండగా, 50తులాల వెండి వస్తువులు, రూ.55వేల నగదు ఉంది. అలాగే ఇత్తడి, రాగి, స్టీల్ ఇతర వస్తువులున్నాయి.

**మార్కెట్ విలువ ప్రకారం అంచనా...**

ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం తులం బంగారాం రూ. 1,30,000గా లెక్క కడితే, ఒక్క బంగారామే రూ. 6,90,000 అవుతుంది. వెండి విలువ సుమారు. రూ లక్ష, నగదు, ఇతర పాత్రల విలువ కలుపుకుంటే మొత్తం నష్టం రూ. 8.5లక్షల పైమాటే. ఈ కేసులో పోలీసులు వ్యవహరించిన తీరుపై అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 11న చోరి జరిగితే 16వ తేది వరకు మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అంతేగాకుండా మొత్తం సుమారుగా రూ. 8.5లక్షల విలువైన సొత్త పోయిందని బాధితులు మొరపెట్టుకుంటుంటే, పోలీసులు మాత్రం అన్ని వస్తువుల విలువ కలిసి కేవలం రూ. 1.74లక్షలు మాత్రమేనని ప్రకటించడం గమనార్హం. న్యాయం చేయాల్సిన పో లీసులే ఇలా విలువను తగ్గించి చూపడం దారుణం. బాధితుల ఫిర్యాదు ఒకలా ఉంటే, పోలీసులు బహిర్గతం చేసిన వివరాలు మరోలా ఉండటం వెనుక అంతర్యమేమిటని జైతాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దొంగతనం కేసులో, బాధితులు ఫిర్యాదులో పేర్కొన్న చోరీ సొత్తు విలువకు, పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన విలువకు మద్య వ్యత్యాసంపై ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ వివరణ కొరగా ఆమె కీలక విషయాలు వెల్లడించారు.

సాధారణంగా దొంగతనం జరిగినప్పుడు బాధితులు తమ ఫిర్యాదులో ఆభరణాల అంచనా విలువను ఎక్కువగా పేర్కొంటారని, అయితే తాము ఎఫ్ఐఆర్ నమోదు చేసే సమయంలో ఆ విలువలో కేవలం 25శాతాన్ని మాత్రమే ప్రాథమికంగా నమోదు చేస్తామని ఆమె తెలిపారు. బాధితులు చెప్పిన పూర్తి అంచనా విలువను ఎఫ్ఐఆర్‌లో నేరుగా నమోదు చేయబోమని ఆమె స్పష్టం చేశారు.



## అయ్యప్ప సామూహిక మహా పడిపూజ

ప్రజాపక్షం /మల్లాపూర్ : మల్లాపూర్ మండలంలోని కొత్తదామరాజు పల్లి గ్రామ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సామూహిక మహా పడిపూజ అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ మేరకు అందంగా అలంకరించిన మండపంలో వినోద్ గురు స్వామి కరములచే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం సామూహిక మహా పడి పూజ వీక్షించిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. అయ్యప్ప దీక్ష పరులు ఉపసర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, కాటిపెల్లి ఆదిరెడ్డి, నారాయణ, వినోద్, శ్రీధర్, రవి నారాయణ రెడ్డి, అయ్యప్ప దీక్షపరులు ,తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండూరి రవీందర్ రావును కలిసిన సర్పంచ్

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం గురువారం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండూరి రవీందర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎంపికైన గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేడీసీసీ బ్యాంకులో 41 సంవత్సరాలు అటెండర్ స్థాయి నుంచి మేనేజర్ స్థాయికి ఎదిగి నిరంతర సేవలు అందించి నిజాయితీ అంకితభావంతో బ్యాంకు అభివృద్ధి కి నిజాయితీ విధేయత తో అందరి మన్ననలు గైకొని బ్యాంకు మేనేజర్ గా విరమణ పొందారు. అదేవిధంగా గ్రామంలో కూడా నిరంతర సేవలు అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కొనియాడారు. ఆయనతో పాటు బ్యాంకు సీఈవో సత్యనారాయణ ,జీఎం బి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## జూడో చాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/కరీంనగర్:పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొత్తపెల్లి రిషిత్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ తెలిపారు.డిసెంబర్ 18 న కరీంనగర్ పట్టణంలోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ఇండోర్‌లో జరిగిన జిల్లా ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలుర జూడో చాంపియన్షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొత్తపెల్లి రిషిత్ 50 ప్లస్ కిలోల విభాగంలో బంగారు పథకం సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 22 వరకు హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి జూడో బాలుర చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. పాఠశాల చైర్మన్ డా॥ ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టరు,ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రవీంద్రపాత్రో లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని, జూడో కోచ్ గోలి సుదాకర్ ను అభినందించారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి హవా



ప్రజాపక్షం/జమ్మికుంట:ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని,మెజార్టీ సర్పంచ్ స్థానాలు సాధించి మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు అన్నారు. జమ్మికుంట లో బిజెపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్దఎత్తున ఘన విజయం సాధించారని,కొన్ని గ్రామాల్లోబిజెపి మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని వారు తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ గారికి అండగా, బిజెపి వైపు వుంటారనడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనమని బిజెపి నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పైన హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పనిచేయాలని వారు కోరారు. ప్రతిపక్ష పార్టీలు పనికట్టుకుని ఈటల రాజేందర్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇవి ఎక్కువ రోజులు నడవవని వీటిని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు రమా రెడ్డి, ఇటుకాల స్వరూప, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజు, గుండేడు సర్పంచ్ మేకల సుజాత రవి, భీంపల్లి ఉప సర్పంచ్ మునిగే రాజు, మౌటం వెంకటేష్ కొమ్ము అశోక్, పల్లపు రవి, మోతే స్వామి,రవిచెందర్ రెడ్డి, మోడెమ్ రాజు, ఉడుగుల రవి, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్ బొజ్జ శరత్, గోవింద రెడ్డి, పోడేటి అనిల్ పసునుటి శివ, బల్సుకూరి సురేష్, గుర్రపు పరశురామ్, నాగపూరి విజయ్, సమ్మిరెడ్డి, అల్లు తదితరులు పాల్గొన్నారు.

# 22, 23న యూనివర్సిటీ సమావేశాలు




ప్రజాపక్షం/కరీంనగర్:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఉమేష్, ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయాల విద్యార్థుల సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22, 23 కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల విద్యార్థుల సమావేశాలను నిర్వహించబోతున్నామని ప్రతి ఒక్క విద్యార్థి భాగస్వాములై విద్యారంగంలో చేర్చాల్సిన మార్పులను, ఎన్ఈపి, వికసిత భారత్ సంబంధించిన అంశాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలో ఉన్న ఉన్నత అధికారులు అతిథులుగా వచ్చి విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్లకు దిశ నిర్దేశం చేసి ప్రభుత్వ యూనివర్సిటీల విద్య మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరై కాకతీయ విశ్వవిద్యాలయంలో జరగబోయే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. శాతవాహన ఈ విశ్వవిద్యాలయాన్ని మరింత బలోపేతం చేయడం కోసం మనమంతా కలిసి సమాలోచనలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యకర్తలు విశ్వవిద్యాలయ కార్యకర్తలు, నందు, నందిని ప్రదీప్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కొత్త అవకాశాలు

### వాక్సెన్ యూనివర్సిటీతో ఎంఒయు

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు భవిష్యత్‌కు అనుగుణమైన, గ్లోబల్ స్థాయి విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వాక్సెన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం (ఎంఒయూ) కుదుర్చుకుంది. ఈ ఎంఒయూ కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పాల్గొనగా, వాక్సెన్ యూనివర్సిటీ తరఫున ప్రతినిధి వినోద్ హాజరయ్యారు. రెండు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఈ ఒప్పందంపై అధికారికంగా సంతకాలు చేయబడ్డాయి. ఈ భాగస్వామ్యం ద్వారా పాఠశాల విద్య మరియు ఉన్నత విద్య మధ్య అనుసంధానం మరింత బలపడనుంది. విద్యార్థులకు కెరీర్ అవగాహన కార్యక్రమాలు, అకడమిక్ ఒరియెంటేషన్ సెషన్లు, వర్క్‌షాపులు, మెంటార్‌షిప్ కార్యక్రమాలు మరియు నూతన విద్యా విధానాలపై అవగాహన కల్పించబడుతుంది. ఈ సందర్భంగా చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాధారిత విద్య మరియు భవిష్యత్‌కు సిద్ధం చేసే విద్యా విధానమే తమ లక్ష్యమని తెలిపారు. వాక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధి వినోద్ మాట్లాడుతూ, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ తీసుకుంటున్న విద్యా ప్రమాణాలు మరియు వినూత్న కార్యక్రమాలను అభినందించారు. ఈ ఎంఒయూ ద్వారా రెండు సంస్థలు కలిసి విద్యార్థులను జ్ఞానం, నైపుణ్యాలు మరియు గ్లోబల్ దృష్టికోణంతో తీర్చిదిద్ది, భవిష్యత్ విద్యా మరియు వృత్తి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా తయారు చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశాయి.

# బాలుడికి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్

ప్రజాపక్షం/కరీంనగర్;బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 15 ఏళ్ల బాలుడికి సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (ఎముక మజ్జ మార్పిడి)నిర్వహించి పునర్జన్మ ప్రసాదించారు. కరీంనగర్‌కు చెందిన సదరు బాలుడు అలోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు వెల్లడించారు. గురువారం కరీంనగర్ యశోద ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ హెమటోఆంకాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ నిపుణుడు డాక్టర్ కె.అశోక్ కుమార్ వివరాలు వెల్లడించారు. లుకేమియా, లింఫోమాస్, మల్టిపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్ వంటి ప్రమాదకర రక్త రుగ్మతలకు తమ యూనిట్ ద్వారా అత్యాధునిక చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు తాము సుమారు 400కు పైగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌లను విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక సాంకేతికతతో కూడిన మౌలిక సదుపాయాలు ఉండటం వల్లే ఇలాంటి సంక్లిష్ట శస్త్రచికిత్సలు సాధ్యమవుతున్నాయన్నారు.

## వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా నూతన వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ డిప్యూటేషన్‌పై పెద్దపల్లి జిల్లాకు వెళ్ళారు. కాగా జగిత్యాల జిల్లా నూతన వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. ఎ.శ్రీనివాస్‌కు జిల్లా వైద్య శాఖ సిబ్బంది శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించి జగిత్యాల జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరదని ఒకవేళ నిర్లక్ష్యం వహించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ ఏ.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఎన్ హెచ్ ఎం, డి పి ఓ రవీందర్, హెచ్ ఈ ఓ లు రామ్ కుమార్, శ్రీధర్, రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటకం భూమేశ్వర్, తరాల శంకర్, సూపర్వైజర్లు శ్రీనివాస్, శ్యామ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ట్రినిటీ డిగ్రీ & పీజీ కళాశాలలో గురువారం రోజున ఎన్ సి సి విద్యార్థులకుయూనిఫాం మరియు ఉపకరణాలను ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనవ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి భావాలను పెంపొందించే దిశగా తమ విద్యాసంస్థల కృషి చేస్తున్నాయని,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశ సేవే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం. నీతా రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం.రామ్‌చందర్ ,ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్ శ్రీ వి. సతీష్ ,కళాశాల అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హరిపురం ఉపసర్పంచ్‌గా తిరుపతి

ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను విడుతల వారీగా నిర్వహించగా మొదటి విడుత లో భాగంగా ఈ నేల 11న ఎన్నికలు నిర్వహించగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామ సర్పంచిగా మెంగని సమత తిరుపతి విజయాన్ని సాధించారు. గ్రామంలో వార్డు సభ్యులుగా 8 మంది విజయాన్ని సాధించగా ఉపసర్పంచ్‌గా ఎన్నికకు కోరం లేక పోవడంతో గురువారం మండల అభివృద్ధి అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించగా 4వ వార్డు చెందిన కూస తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక నియామక పత్రాన్ని ఎంపీడీఓ ఉపసర్పంచ్ అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అద్దూరి మోహన్,బండారి రవీందర్, ఏజ్జ లత,రామంచ స్వరూప, పంచాయతీ కార్యదర్శి నవ్య తోపాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో వార్డెన్‌గా మనోజ్ కుమార్ నియామకం

ప్రజాపక్షం/కరీంనగర్:శాతవాహన విశ్వవిద్యాలయంలోని బాలుర వసతిగృహ వార్డెన్ గా బిజినెస్ మానేజ్మెంట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న డా॥.ఎం.మనోజ్ కుమార్ కి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ గా డా॥ కృష్ణకుమార్ కి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీచేసిన రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, చీఫ్ వార్డెన్ ఆఫీస్, స్పోర్ట్స్ బోర్డు ఆఫీస్ లొ డాక్టర్ నజీముద్దీన్ మున్వర్ కి జాయినింగ్ రిపోర్ట్ అందజేసారు. స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ, చీఫ్ వార్డెన్ మాట్లాడుతూ నూతనంగా ఉత్తర్వులు అందుకున్న అధికారులు తమ భాధ్యతలను సమర్ధవంతంగా పనిచేసి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంలో నూతన వార్డెన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు తమపై పెట్టిన భాద్యతలకు ఉపకులపతికి, రిజిస్ట్రార్ కి, ఓఎస్‌డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥ రాజు, విశ్వవిద్యాలయ పిడి విజయ్ కుమార్, వార్డెన్స్ డా॥ ఎస్.కిరణ్, సావిత్రి, జయంతి, వసతిగృహ సంరక్షకురాలు సంధ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణకు ఇంటింటి సర్వే

## కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**ప్రజాపక్షం/కరీంనగర్:**జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 నుండి 31వ వరకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అనుమానితులను గుర్తించాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వాళ్ళకి మందులు, పూర్తి చికిత్స అందించాలని కోరారు. ఆరోగ్యసిబ్బందికి ప్రజలు సహకరించాలని, కుష్టు వ్యాధి నిర్ధారణ అయిన వారు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులతో పాటు పూర్తి చికిత్స తీసుకొని నయం చేసుకోవచ్చని తెలిపారు. లెప్రసీ వ్యాధి లక్షణాలను గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. లెప్రసీ వ్యాధి చికిత్సకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులను పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ 14 రోజులపాటు ప్రతి హాబిటేషన్లో ప్రతి ఇంటింటికి సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి కారక క్రిమి మైక్రో బ్యాక్టీరియా లేప్రే మానవ శరీరంలో ప్రవేశిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని అనుసరించి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి 3 నుంచి 5 సంవత్సరాల కాలం పడుతుందని అన్నారు. దీన్ని పూర్తిగా త గ్గించడానికి బహుళ ఔషధ చికిత్స ఉందన్నారు. ఈ వ్యా ధి లక్షణాలను ముందే గుర్తి స్తే పూర్తి చికిత్స తీసుకొని తొందరలోనే నయం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధ మాట్లాడుతూ స్పర్శ లేని ఎర్రని రాగ, గోధుమ రంగు మచ్చలు ఉన్నవారు ఆరోగ్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. డిటిసిఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రాజగోపాల్ రావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గ్రామ సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్ అన్నారు. గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో మొదటి, రెండవ, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచి విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గెలిచిన అభ్యర్థులు తమ తమ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని మరింత పెంచేలా పల్లెల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాలలో బి ఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ కు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా గెలిచిన అభ్యర్థులకు త్వరలోనే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా సత్కరిస్తామని తెలిపారు.

# గోపా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

## ఉమ్మడి జిల్లా గోపా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** డిసెంబర్ గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ గోపా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా గోపా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గోపా స్వర్ణోత్సవాలకు సంబంధించి పోస్టర్ ను గురువారం సుల్తానాబాద్ లోని గౌడ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి ఎదుర్కొంటున్న సమస్యలు, యువతకు సరైన విద్య, ఉపాధి అవకాశాలు, రాజకీయ రంగంలో గౌడ ప్రాతినిధ్యం పై ఈనెల 26న హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన గోపా సరోత్సవాలకు అధిక సంఖ్యలో గౌడ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ ప్రతినిధులు అడ్డగుంట రాజేందర్, బైరగోని రవీందర్ గౌడ్, ఏరు కొండ తిరుపతి,వేముల కిరణ్, పోడేటి వెంకటేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్యం నరేష్ గౌడ్, కొయ్యడ రమాకాంత్,తదితరులున్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి ఆపన్న హస్తం

## వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ అపన్న హస్తం అందిస్తూ ఆర్థికంగా చేయూతనందిస్తు బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ నాయకులు వ్యాల హరీష్ రెడ్డి పలువురి అభినందనలు అందుకుంటున్నారు. వివరాలకెళితే రామగుండం 21,22 డివిజన్లో లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతం బారినపడి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుండగా విషయం తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి అతని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా అతని కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి మండలంలోని బిఆర్ఎస్ బలపరిచిన రాఘవపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తాడిచెట్టు చామంతి శ్రీకాంత్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవాపూర్ గ్రామంలో తాను చేసిన అభివృద్ధి ప్రజలు గుర్తించి తీర్పు చెప్పారని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్య, కుమారస్వామి, రామస్వామి, టిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన అంతర్గాం సర్పంచ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామ సర్పంచిగా ఇటీవల గెలుపొందిన అంబోతు రవికుమార్ నాయక్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రవి కుమార్‌తోపాటు గెలుపొందిన పలువురు వార్డు సభ్యులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, యువ నాయకుడైన రవినాయక్, అతడి మిత్ర బృందంతో పార్టీలోకి రావడం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి అన్నిచోట్ల గెలుపొందిన సర్పంచి, ఉప సర్పంచి, వార్డుసభ్యులు పార్టీలో చేరుతున్నారన్నారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతో గ్రామాన్ని అనివిధాల అభివృద్ధి చేస్తానని టిటిఎస్ అంతర్గాం సర్పంచి రవినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన గుమ్మునూర్ సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోనిగుమ్మునూర్ సర్పంచ్ చేరుకుతోట సురేష్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ సర్పంచ్ చెరుకతోట సురేష్ కు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నమ్మి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మంత్రి సర్పంచికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20న కలెక్టరేట్‌లో అవగాహన శిబిరం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవలు విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు మీ హక్కు అనే అంశంపై కలెక్టరేట్ లో డిసెంబర్ 20న శనివారం అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేసుకొని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెంట్స్, మ్యూచువల్ ఫం డ్స్, బీమా తదితరాలకు సంబంధించి డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. డిసెంబర్ 20ననిర్వహించే అవగాహన శిబిరంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించిన జిల్లా ఉన్నతాధికారులకు సన్మానం

## పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ





**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో మూడు విడుతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, ట్రైని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, డిఆర్డిఎ అడిషనల్ పిడి మదన్మోహన్ ని పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మూడు విడుతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించేలా సదుపాయాలు కల్పించిన జిల్లా అధికారులకు పి.ఆర్.టి.యు.టి.ఎస్జగిత్యాల జిల్లా శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# చేనేత వస్త్రాలను కొనుగోలు చేయండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** చేనేత వస్త్రములను కొనుగోలు చేసి చేనేతకు చేయూతనివ్వగలరని డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ వి. జనార్ధన్( కరీంనగర్) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.టెస్కో, గోదావరిఖని విక్రయశాల మెదర్ బస్తీ నుండి షాపు నెం. 26, మున్సిపాల్ షాపింగ్ కాంప్లెక్స్, పోచమ్మగుడి దగ్గర, లక్ష్మి నగరనకు మార్చబడినది, టెస్కో విక్రయశాల యందు జనరల్ వస్త్రములు అనగా బందర్, రాజమండ్రి, మాదవరం, గద్వాల్, బెడ్షీట్స్, టవల్స్, లుంగీలు, నవర్లు కలవు వాటిపై 30% ప్రత్యేక తగ్గింపు కలదు, రాజ్కోట్, పై 40% తగ్గింపు కలదు అని, మా వద్ద చేనేత లక్ష్మి పథకం కలదు. ఇట్టి స్కీం నందు (4) లేదా (9) నెలలు రూ. 500, 1000, 1500లు వాయిదా పద్దతిలో చెల్లించి (5) లేదా (10) నెల అంతము తర్వాత వస్త్రములను ఖరీదు చేయగలరని తెలిపారు.పైన తెలిపిన స్కీంల ద్వారా కొనుగోలు దారులు చేనేత వస్త్రములను విరివిరిగా కొనుగోలు చేసి చేనేతకు చేయూతనివ్వగలరని, చేనేత పారిశ్రామికులకు పని కల్పించాలని డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ వి. జనార్ధన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

పోస్టల్ అవగాహన సదస్సులో
పోస్ట్ మాస్టర్ స్వప్న

**ప్రజాపక్షం/ముత్తారం :** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఓడేడ్ పోస్టుమాస్టర్ స్వప్న పేర్కొన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో పోస్ట్ మాస్టర్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వ హించిన పోస్టల్ అవగాహన సదస్సులో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ పాల్గొని మాట్లాడారు. తపాలా శాఖలో అమ లవుతున్న సేవింగ్, ఇన్సూరెన్స్ పథకాలను వివరిం చారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమల వుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలాశాఖ నుండి సేవింగ్స్,



బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రిక రింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలు కొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవ కాశం ఉంటుందన్నారు. సుకన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలి పారు.తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపా యలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుంద న్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవ నజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథ కాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవ చ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు రమేష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో గ్రామాభివృద్ధి చేస్తాం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నూతన పాలకవర్గ సభ్యుల , గ్రామ ప్రజల సమిష్టి కృషితో మొగిలిపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభి వృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మొగిలిపేట గ్రామా భివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ గోల్కొండ కళా రమేష్,ఉప సర్పంచ్ దండవేణి రాజేందర్ లతోపాటు వివిధ వార్డుల్లో ఎన్నికైన వార్డు సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అభి నందనలు తెలిపారు. మొగిలిపేట ప్రజలందరికీ ఎల్లవేళలా అందు బాటులో ఉండి సేవ చేస్తామని మెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ఘనంగా సన్మానించారు. వర్ష కొండ సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకట్, వేముల కుర్తి సర్పంచ్ తరి రామాను జం, యామపూర్ సర్పంచ్ కనుక నగేష్, ఫకీర్ కొండాపూర్ సర్పంచ్ తోట రమేష్, కోజన్ కొత్తూ రు సర్పంచ్ చల్ల రక్షత పురుషోత్తం లను వారు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడా లని నూతన సర్పంచులకు వారు సూచించారు.

# రెండేళ్లలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణా రాష్ట్రంలో రాబోయే రెండేళ్లలో కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడబో తోందని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మ పురి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పం చ్ అభ్యర్థులను గురువారం ఆయన అభినందించి శాలు వాలతో సన్మానించారు. ఈ సందర్బంగా ఈశ్వర్ మాట్లా డుతూ.. గెలిచిన సర్పంచ్ లు ప్రజలకు జవాబుదారు లుగా ఉండాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మదిరిగే ఫలితాలు వచ్చాయని ప్రజల తీర్పు చూసి ఆ పార్టీ నాయకులకు గట్టి షాక్ తగి లిందని చెప్పారు. కేసీఆర్ నేతృత్వంలోని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి పథంలో నడి



చిందని అన్నారు.తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ,మల్లేశం,మహిపాల్ రెడ్డి,కిషోర్ రావు,రంజిత్,ఆసిఫ్,విజయ్,మోహన్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఇకెవైసి పూర్తి చేసుకోవాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతీ రేషన్ కార్డు దారు తన యొక్క వేలిముద్ర సహాయంతో 100% ఇకెవైసి పూర్తి చేసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 76.29% మాత్రమే పూర్తి చేసుకున్నారని, మిగిలిన (1,68,272) రేషన్ కార్డు లబ్ధిదారులు, (5) సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్నవారు వారియొక్క నివాస సమీపంలో అందుబాటులో వున్న రేషన్ షాపునకు వెళ్ళి తమ యొక్క ఇకెవైసితప్పక పూర్తిచేసుకోవలని అన్నారు.5 సంవత్స రాల వయసు పూర్తి కాని పిల్లలకు ఇకెవైసి నుండి మినహాయింపు ఇవ్వడమైనది. ఎప్‌పి షాపు డీలర్లు కూడా వారియొక్క రేషన్ షాపు లను తెరచివుంచి ఇకెవైసి పూర్తిచేయుటకు సహకరించవలెను,రేషన్ షాపులయందు ఈ విషయంలో కార్డు దారులతో సహకరించి, ఇకెవైసి పూర్తి చేయాలని, ఈ విషయంలో వారు వారి షాపునందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదానందం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షునిగా ముత్తారం మండలం మచ్చు పేట గ్రామానికి చెందిన గోవిందుల సదానందం (ఆనంద్) ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో గురు వారం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కలిసి ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఆయన ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సదానందం (ఆనంద్) మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని..పెరిక కూల సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం తన పెరిక నియామకానికి సహకరిం చిన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కార్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రం శెట్టి ముత్తయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కర్రె సురేందర్, రాష్ట్ర విక లాంగుల కార్పొరేషన్ చైర్మన్ పెరిక కూల సంఘం సాధకుడు మత్తునేని వీరయ్యకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండే రాజేం దర్ తోపాటు జిల్లా,మండల పెరిక సంఘం నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫర్టిలైజర్ యాప్‌పైన అవగాహన

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** యూరియా పంపిణీ మరింత సులభతరం చేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 20 నుండి నూతనంగా తీసుకొస్తున్న ఫర్టిలైజర్ యా ప్ విధానము గురించి స్టేట్ లెవెల్ వీడియో కాన్ఫరెన్స్‌ని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారులు నూతన యాప్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ని తిలకించారు.మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన యాప్ ద్వారా రైతులు తమ దగ్గర్లో ఉన్న డీలర్ల వద్ద గల యూరియా స్టాక్ వివరాలని ఇంటి నుండే ఆన్లైన్ లో తెలుసుకోవచ్చని షాప్ దాక వెళ్లి లైన్ లో నిల్చోవాల్సిన పని ఉండదు అని తెలిపారు. రైతులు తమ మొబైల్ నెంబర్ తో లాగిన్ అ య్యి పంట వివవరాలు నమోదు చేస్తే తను ఎంపిక చేసు



కున్న డీలర్ వద్ద తనకు కావాల్సిన యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చని ఆయన అన్నారు. దీనికి ఒక బుకింగ్ ఐడి లభిస్తుంది. ఈ బుకింగ్ ఐడితో డీలర్ వద్దకు వెళ్లి రై తులు తమ కావాల్సిన యూరియా ని తీసుకోవచ్చని వ్యవ సాయ అధికారి తెలిపారు. అనంతరం మండల వ్యవసా య అధికారి రాజ్ కుమార్ మండలంలోని డీలర్‌ల అంద రితో సమావేశం ఏర్పాటు చేసి యూరియా స్టాక్ వివరా లను రోజువారీగా యాప్ లో ఎంట్రీ చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ ఓ లు ప్రవళిక, సాయి కృప, వినోద్, సాగర్, డీలర్ లు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌కు మాజీ జెడ్పిటిసి ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బ ద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్‌ను మాజీ జెడ్పిటిసి జంగిలి సునీత వెంకట్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిద్దరికీ ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.గ మాజీ కోఆప్షన్ మెంబర్ ఏలేటి చిన్నారెడ్డి, పుప్పాల నాగేష్, నరేష్ పటేల్, గజ్జ రాజేష్, వొద్దె రాజు, జంగిలి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలు నిలిపివేయొద్దు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి లో డిసెంబర్ 23 న జరిగే దినోత్సవ వేడుకలు నిలిపివేయొద్దని, కొనసాగించా లని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రక టన లో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తేదీని సింగరేణి దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందేనని, ఈ వేడుకలను గత సంవత్సరం వరకు అన్ని ఏరియా స్థాయిలలో మరియు కొత్తగూడెం లోని కంపెనీ ప్రధాన కార్యాలయంలో యాజమాన్యం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందించడంలో, గర్వం, ఐక్యత మరియు శ్రామిక శక్తిలో అనుబంధాన్ని పెంపొందించడంలో మరియు ఉద్యోగులు మరియు సంస్థ మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయని ఆయన అన్నారు.ఐతే ఇటీవల సింగరేణి దినోత్సవ వేడు కలు నిలిపివేయ బడినట్లు గుర్తింపు సంఘం దృష్టికి



వచ్చిందని దీని వల్ల ఉద్యోగు లలో నిరాశ, నిరుత్సాహానికి కార ణమౌతుందని ఆయన అన్నారు. ఇటువంటి సందర్భాలు కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, ఉద్యోగుల ప్రేరణకు మరియు సంస్థ వృద్ధి మరియు వారసత్వా నికి శ్రామిక శక్తి యొక్క సమిష్టి సహకారాన్ని గుర్తించడానికి ము ఖ్యమైనదని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవాన్ని పునరుద్ధరించి, గతంలో చేసినట్లుగా, అన్ని ప్రాంతాలలో మరియు కంపెనీ స్థాయిలో కొనసాగించాలని కోరుతూ యాజ మాన్యం కు గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. కనుక యాజమాన్యం గతంలో వలే అన్ని ప్రాంతాల లలో సింగరేణి డే ఉత్సవాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్ష కొండ సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకట్, వేముల కుర్తి సర్పంచ్ తరి రామానుజం, యామపూర్ సర్పంచ్ కనుక నగేష్, ఫకీర్ కొండాపూర్ సర్పంచ్ తోట రమేష్, కోజన్ కొత్తూరు సర్పంచ్ చల్ల రక్షత పురుషోత్తం లను వారు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని నూతన సర్పంచు లకు వారు సూచించారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**శ్రీరాంపూర్ విలేజ్ అల్లూరి సీతారామరాజు నగర్ లోని అభయాంజనేయాలయం ప్రాంగణంలో బుధవారం అర్ధరాత్రి వరకు అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బోయిని కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని గురుస్వామి సంగనబట్ల నరహరిశర్మ నిర్వహించారు. ముందుగా అయ్యప్ప, గణపతి, కుమార స్వామి చిత్రపటాలను కాలనీలో శోభాయాత్రగా పూజా మందిరం వరకు తీసుకువచ్చారు. పడిపూజలో భాగంగా 18 కలశాలతో, 18 రకాల పూలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తుల భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ధర్ని మధూకర్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సమితి శ్రీరాంపూర్ అధ్యక్షులు బొడ్డు లచ్చన్న, రాష్ట్ర మీడియా ఇన్ చార్జి భాస్కర్ల రాజేశం, ఉపాధ్యక్షులు రఘుపతి రావు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు కొత్త గట్టు శ్రీనివాసచారి, ముల్కల రవికృష్ణ, అప్పయ్య, అప్పని నగేష్, రంగు అరుణ్ కుమార్, సంపత్, ప్రసాదాచారి, ఆలయ కార్యదర్శి ముత్తె రాజయ్య, ఉపాధ్యక్షులు పులిగిళ్ల లక్ష్మణరావు, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాజీ మార్గమే రాజ మార్గం

### జిల్లా ఎస్పి నితికా పంత్

**ప్రజాపక్షం/కౌటాల :**వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీ పడితే వెంటనే సమసిపోతాయని, రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పి నితికా పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని వివిధ రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ వరకు ఆసిఫాబాద్, సిర్పూర్ టి కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, కక్షీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోర్టుకు హాజరై కేసులు రాజీ చేసుకుంటే వాటిని పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రమాద కేసులు, వ్యక్తులపై దాడి, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, చిన్న తరహా దొంగతనం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతో పాటు ఇతర రాజీపడదగు కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ ప్రక్రియ కోసం ఫిర్యాదుదారులు, నిందితులు తమ ఆధార్ కార్డులతో సంబంధిత కోర్టులలో హాజరుకావాలని కోరారు. లోక్ అదాలత్ వినియోగించుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్టు కానిస్టేబుళ్లను సంప్రదించాలని అన్నారు.

# తిర్యాణిలో కాంగ్రెస్ ప్రభంజనం

### కాంగ్రెస్ జిల్లా నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్



**ప్రజాపక్షం/తిర్యాణి :**తిర్యాణి మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి 17 పంచాయతీలను కైవసం చేసుకుంది. క్షేత్రస్థాయిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని 17 స్థానాల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ఘనంగా సన్మానం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ఆ నమ్మకమే ఈ విజయాన్ని అందించిందని అనిల్ గౌడ్ పేర్కొన్నారు. గెలుపొందిన సర్పంచ్‌లు మడవి రాజేష్, జుమ్మిడి కిష్టయ్య, తుమ్మరం మాన్కు, నైతం మంగు, సీడం కృష్ణ, టెకం సురేష్, మడవి తులసి, ఏదుల సుమలత, తుమ్మరం గోపాల్, పోయాం రేణుక, కురిసెంగ లక్ష్మి, ఆత్రం రాధా, రాయసీడం వినోద్ కుమార్, కూడ్మేత హనుమంతరావును ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, ఆత్రం సక్కు, యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో గెలవాలని అధికార పార్టీ యత్నం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగదీష్



**ప్రజాపక్షం/తిర్యాని:**దొంగ ఓట్లు వేయించుకుని అధికార పార్టీ పీఠాలను దక్కించుకోవాలని చూస్తోందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్ విమర్శించారు. తిర్యాని మండలంలో జరిగిన ఎన్నికల అక్రమాలపై ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గంభీరావుపేట గ్రామానికి చెందిన కంపెల శ్రీనివాస్ తిర్యాణి గ్రామపంచాయతీ 8వ వార్డులో, గంభీరావుపేట 3వ వార్డులో రెండు చోట్ల ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. అలాగే అతని భార్య లావణ్య కూడా రెండు గ్రామ పంచాయతీలలో ఓట్లు వేశారని ఆధారాలతో సహా వెల్లడించారు. ఒకే మండలంలో రెండు చోట్ల ఓటు వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అధికార పార్టీ దాహంతోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతోందని, చనిపోయిన వారి పేర్ల మీద కూడా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. వీటిపై రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో కేసు వేస్తామని, తమ వద్ద సాంకేతిక ఆధారాలు ఉన్నాయని వాటిని న్యాయస్థానానికి సమర్పిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శివప్రసాద్ మాట్లాడుతూ దొంగ ఓట్లపై రీపోలింగ్ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్న ఈ చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గెలిచిన పది మంది సర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించారు.

# గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల కృషి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్;**నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని చెన్నూరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపునిచ్చారు. క్యాతనపల్లిలోని ఆయన స్వగృహంలో 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు బాల్క సుమన్ ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో ఓడిన వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గం ఎన్నికల్లో పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి

### యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి

**ప్రజాపక్షం/మంచిర్యాల రూరల్ :**మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపభూయిష్టంగా ఉందని, వెంటనే నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజ్ నగర్ లో ఉన్న మోడల్ స్కూల్ ను యుఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ పాఠశాలల్లో అన్నం మెత్తగా మారి తినలేని స్థితిలో ఉందని



విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అనేక పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొందని, అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా తక్షణమే నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని మణి చరణ్, నాయకులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్‌లో దొంగల హల్చల్



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్:**రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడి లడ్డా రైస్ మిల్లు సమీపంలో గల సాయి కుటీర్, దుర్గ టౌన్ షిప్ పరిసరాల్లో అర్ధరాత్రి దొంగలు సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు టార్చ్ లైట్లతో ఇళ్ల పరిసరాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రెక్కీ నిర్వహిస్తున్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఉన్నట్లు గమనిస్తే దొంగతనాలకు పాల్పడేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దొంగల సంచారానికి సంబంధించిన దృశ్యాలు స్థానిక సిసి కెమెరాలలో రికార్డు అయ్యాయి. ఈ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు తెలిపారు. కాగా దొంగతనాలు జరగకముందే పోలీసులు స్పందించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని, దొంగలను పట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా వెల్ బేబీ షో

### ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ డిస్పెన్సరీలో డివిజనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రమేష్ ఆధ్వర్యంలో వెల్ బేబీ షో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమరాణి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చిన్నారులలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, శిశు సంరక్షణపై తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. చిన్నప్పటి నుండే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఆటలు, వ్యాయామం, చదువుపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ఆహారపు అలవాట్లు, టీకాలు, ఆరోగ్య పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్ సురేందర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. మురళీధర్ రావు, డాక్టర్ మనీషా, పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాపూర్ ఉప సర్పంచ్‌గా కవిత

### లాటరీ ద్వారా విజేతగా నిర్ణయం



**ప్రజాపక్షం/దండేపల్లి:**దండేపల్లి మండలంలోని పాత మామిడిపల్లి, లింగాపూర్ గ్రామాలకు గురువారం ఉప సర్పంచుల ఎన్నికలు నిర్వహించారు. లింగాపూర్ గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ పదవి కోసం భానవత్ నారాయణ నాయక్, భానవత్ కవిత పోటీ పడ్డారు. మొత్తం పది వార్డు సభ్యులలో ఒకరు గైర్హాజరు కాగా, మిగిలిన తొమ్మిది మందితో పాటు సర్పంచ్ కలిపి పది మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇరువురు అభ్యర్థులకు చెరో ఐదు ఓట్లు రావడంతో ఫలితం టై అయింది. దీంతో రిటర్నింగ్ అధికారి లాటరీ తీయగా ఐదవ వార్డు సభ్యురాలు కవిత విజేతగా నిలిచారు. పాత మామిడిపల్లి గ్రామ పంచాయతీలో ఎనిమిదవ వార్డు సభ్యుడు గుర్రాల నరేష్ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత వారం జరిగిన ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎంపికపై సయోధ్య కుదరకపోవడంతో వార్డు సభ్యులతో క్యాంప్ నిర్వహించారు. చివరకు అందరూ ఏకాభిప్రాయానికి రావడంతో నరేష్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా పాత మామిడిపల్లి నూతన పాలకవర్గాన్ని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి శాలువాలతో సత్కరించారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ..విద్యార్థులకు గాయాలు

ప్రజాపక్షం/బైంసా:బైంసా మండలం వాడి గ్రామంలో గురువారం ఉదయం పాఠశాల విద్యార్థులతో నిండి వస్తున్న ఆటోని,బైంసా పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూలమలుపు ప్రాంగణంలో గ్యాస్ టాకీలతో గోదాంకి వెళ్తున్న లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న విద్యార్థులకు గాయాలయ్యాయి.దీంతో వారిని పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## సమస్యల గురించి మున్సిపల్ డిఇకి వినతి



ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని పలు సమస్యల గురించి మున్సిపల్ డిఈ సంతోష్ కుమార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు రావు రాము మాట్లాడుతూ కిసాన్ గల్లిలోని 14,15,1 వార్డులో మిషన్ భగీరథ వాటర్ లీకేజీ అయి రోడ్లపై పారుతున్నాయి.ఎల్లగౌడ్ ఇంటి ముందర నుంచి మన గల్లీ పోలీస్ స్టేషన్ వరకు వాటర్ లీకేజీ అయి ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారు.ఈసమస్యను మున్సిపాలి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అదేవిధంగా 14వ వార్డులోని కిసాన్ గల్లీలోని హల్దా లాస్మన్న ఇంటి ముందరి కల్వర్టు ద్యామేజ్ అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగింది.అదే విధంగా 1వ వార్డు గట్టు మైసమ్మ గల్లిలో కల్వర్టు పాడే బాగా రోజులై ప్రజలు ఇబ్బంది జరుగుతున్నారు.ఆ సమస్యను మున్సిపాలిటీలో సమస్యను వివరించడం జరిగింది.వారు ఈ సమస్యలన్నింటిని రెండు లేదా మూడు రోజులలో పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము,కె.భూకిరణ్,బోల్సెట్టి రాకేష్,ముల్లావార్ అనిల్,పల్సి పండరి సమస్యలను వివరించడం జరిగింది.

## మానవత్వానికి దక్కిన సముచిత గౌరవం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :కులమతాలకు అతీతంగా,నిస్వార్థంగా సేవలందిస్తూ సమాజంలో చెరగని ముద్ర వేసుకున్న శివాజీ నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సాడిగ పోతన్నకు అరుదైన గౌరవం దక్కింది.ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే కాకుండా,ఎవరూ లేని అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ మానవత్వానికి మించిన ధర్మం లేదని నిరూపిస్తున్న ఆయన సేవలను గుర్తించి ఇటీవల ఘనంగా సన్మానించారు.నిర్మల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక సమక్షంలో,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి(డిఎంహెచ్వో)రాజేందర్ చేతుల మీదుగా ఈ గౌరవ సత్కారం జరిగింది.ఎటువంటి స్వార్థం ఆశించకుండా నిరంతరం సమాజ సేవలో ముందుండే ఆయనకు దక్కిన ఈ గుర్తింపు నిర్మల్ పట్టణానికే గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధత,సేవా భావం నేటి తరానికి దిశానిర్దేశం చేస్తున్నాయని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# పండగకు ముందే ప్రమాదం..

ప్రజాపక్షం/ఖానాపూర్ :సంక్రాంతి పండగ అంటే గాలిపటాల సంబరం గుర్తొస్తుంది.సంక్రాంతి పండుగకు పదిహేను రోజుల ముందునుంచే గ్రామాలు,పట్టణాల్లో గాలిపటాలను ఎగరవేయడం మొదలవుతుంది.అయితే గాలిపటాలను ఎగరేసేందుకు కాటన్ దారలతో పాటు ప్రమాదకర మాంజాలను వాడుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం ఎవరో ఖానాపూర్ పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో మాంజాతో గాలిపటం ఎగరేశారు.అది కాస్త బైక్ పై అంగడి బజార్ వైపు వెళ్తున్న వాళ్లకు తగలడంతో బైక్ పైనున్న యువతికి మాంజా తగిలి బైక్ పై నుంచి క్రిందపడిపోయింది.స్వల్ప గాయాలతో బయటపడ్డ యువతిని స్థానికులు రక్షించగా యువతి ప్రమాదానికి కారణంగా స్థానికులకు ప్రమాదకర మాంజా దర్శనమిచ్చింది.ప్రమాదకర మాంజా లు గొంతులకు చుట్టుకుని ప్రాణాలు పోయి కుటుంబాల్లో విషాదం నింపిన ఘటనలు చూస్తూనే ఉన్నాం.పట్టణానికి చుట్టూ ఉన్న 25 గ్రామాల ప్రజలు నిత్యం ఖానాపూర్ కు రాకపోకలు సాగిస్తుంటారు.గురువారం పట్టణంలో జరిగిన ఘటన పునరావృతం అయ్యి ప్రమాదాలు జరగవచ్చని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అటవీ అధికారులు,పోలీసులు,స్వచ్ఛంద సంస్థలు మనుషులకు,పక్షులకు,పర్యావరణానికి ముప్పుగా ఉన్న మాంజాలను వాడొద్దని షాపులలో తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.అయినను ప్రభుత్వ హచ్చరికలను వ్యాపారులు బేఖాతరు చేస్తూ చైనా మాంజా లను షాప్‌లలో యధేచ్ఛగా విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా చైనా మాంజాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ పట్టణం,పలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:జిల్లాలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ,పల్స్ పోలియో,ఎలక్షన్ డ్యూటీల తాలూకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ,డిసెంబర్ 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా లెప్రసీ సర్వే నిర్వహించాలని ఆరోగ్య శాఖ అధికారులు ఆశా వర్కర్లను ఆదేశిస్తున్నారని అయితే గత ఏడాది(202324)కి సంబంధించిన లెప్రసీ బల్లులే నేటికీ చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.ప్రజలకు సేవ చేయడానికి ఆశా వర్కర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ,చెల్లించాల్సిన నిధులపై స్పష్టత లేకపోవడం వల్ల వారు వెట్టిచాకిరికి గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఒత్తిడి చేయడం సరికాదని,ఆశా వర్కర్లకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు.ఆదేవిధంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు పి.గంగామణి మాట్లాడుతూ,నిర్మల్ జిల్లాలో పేరుకుపోయిన ఆశా వర్కర్ల బిల్లుల విషయమై ఇప్పటికే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి(డిఎంహెచ్వో)కు వినతిపత్రం అందజేశామని,కానీ అధికారుల నుండి ఆశించిన స్పందన రావడం లేదని విమర్శించారు.

పాత బకాయిలు చె ల్లించకుండానే కొత్తగా సర్వేలు నిర్వహించాలని అధికారులు ఆశా వర్కర్లపై ఒత్తిడి తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు.పనిచేసిన కాలానికి రావాల్సిన డబ్బులు చెల్లి ంచడంలో ప్రభుత్వం,అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆమె ఖండించారు.తక్ష ణమే పెండింగ్ నిధులను విడుదల చేసి ఆశా వర్కర్లను ఆదుకోవాలని.లేనిపక్షంలో ఆశా వర్కర్ల యూనియన్ పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ముధోల్ :మూడవవిడత పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిజెపి సర్పంచ్ అభ్యర్థిలను గురువారం ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తన నివాసంలోని ముధోల్ మండలంలోని చింతకుంట సర్పంచ్ మహాలింగి లక్ష్మి గంగాధర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పట్టుకొమ్మల్లా సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి చేయాలని,తన వంతు సహాయ సహకారాలు అందించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సాగౌడ్,మాజీ సర్పంచ్ నరేందర్ రాథోడ్,దేశ్పాండే రామారావు,నాయకులు దేశ్పాండే సాయిప్రసాద్,లోచన్ ,మహేష్ గంగాధర్,సాయన్న, రవి, ముత్యం,సురేష్, పండరి చింతకుంట,చింతకుంట గ్రామస్తులు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

ప్రజాపక్షం/భీమ్‌గల్:భీమ్‌గల్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు పార్టీలకతీతంగా కలిసి రావలని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలంరవి కోరారు. గురువారంసర్వసమాజ్ కమిటీ కార్యాలయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీ నాయకులతో పాటు వ్యాపారులు, మీడియా మిత్రులు, అడ్వకేట్లు, రైస్ మిల్ వ్యాపారులు బ్రాహ్మణులు,మైనార్టీ వారు ఇతర వర్గాల వారు పాల్గొన్నారు. పట్టణంలో ఇప్పటికే కోర్టుర్పాటుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో పాటు పోస్టల్ భవనం మంజూరైంది. కానీ అట్టి పనులు చేయించుకోవటంలో తీవ్ర జాప్యత వస్తోంది.

దాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీల వారు ఒకరిపై ఒకరు విమర్శలకు పోకుండా పార్టీలకతీతంగా అ ందరూ కలిసికట్టుగా అభివృద్ధి పనులు సాధించుకునేందుకు ముందుకు రావలని సమావేశంలో నిర్ణయంతీసుకున్నారు. అఖిలపక్షం తీసుకున్న నిర్ణయం మేరకు అభివృద్ధి విషయంలో అందరూ ముందుకెళ్లాలని చెప్పారు. ఇందులో భాగంగా కోర్ట్ ఏర్పాటు కోసం శుక్రవారం 19.12.2025 న హైదరాబాద్‌లో హైకోర్టు జడ్జీ ప్రవీన్ రావు ఇతర ప్రధాన వ్యక్తులను కమిటీ సభ్యులు కలవాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది.

## ఎస్‌పిఎం క్వార్టర్స్ వద్ద భారీ కొండచిలువ పట్టివేత

ప్రజాపక్షం/కాగజ్‌నగర్:కాగజ్‌నగర్ ఇఎస్ఐ సమీపంలోని ఎస్‌పిఎం క్వార్టర్స్ వద్ద భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. నివాస ప్రాంతంలో కొండచిలువ తిరుగుతుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అందరికీ సమాచారం అందించారు. జనసంచారం ఉన్న చోట భారీ పాము ప్రత్యక్షం కావడంతో కాలనీవాసులు ఆందోళన చెందారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు ధైర్యంగా స్పందించి, ఎలాంటి ప్రమాదం జరగకుండా చాకచక్యంగా కొండచిలువను పట్టుకున్నారు. సెక్యూరిటీ గార్డులు చూపిన తెగువను స్థానికులు అభినందించారు. అనంతరం అటవీ అధికారులకు సమాచారం ఇచ్చి, వారి సూచనల మేరకు కొండచిలువను పట్టణానికి దూరంగా ఉన్న అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలివేశారు. దీంతో ఎస్‌పిఎం క్వార్టర్స్ నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.



## నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

ప్రజాపక్షం/ముధోల్:తమ ప్రత్యర్థి సభ్యులు అసత్య ఆరోపణలు చేసి ఎన్నికల్లో గెలవాలని భావించిన గ్రామ ప్రజలు వాటిని నమ్మకుండా తమకు అండగా నిలిచి గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటామని మండలంలోని అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఎన్నో అబద్ధాలను సృష్టించి తమపై నెగ్గాలన్న సభ్యులకు గ్రామ ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం తెలిపారని పేర్కొన్నారు.గతంలోనే ప్రజాప్రతిధిగా లేకున్నా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల ముందుకు వచ్చిన తమపై కొందరు సభ్యులు దుష్ప్రచారం చేసిన తాము చేసిన సేవలను

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండల కేంద్రంలో గెలిచిన నీలిమ రవీందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో గ్రామస్తులు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల ప్రజలు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా గ్రామం కోసం మండల ప్రజల కోసం పనిచేసిన నిస్వార్థపరుడని ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించినందుకు మండలంలోనే అత్యధిక మెజార్టీతో రావడం జరిగిందని అన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఎల్లవేళలా గ్రామస్థాయిలో కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంకోసం అందుబాటులో ఉంటామని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి ఉపసర్పంచ్ విరాళం

ప్రజాపక్షం/ఖానాపూర్‌రూరల్:ఖానాపూర్ మండలం రంగపేట గ్రామ ఉప సర్పంచ్ మదాసు రాజమణిఅంతయ్య దంపతులు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి పాత ఆలయ అభివృద్ధి పనుల కోసం 1లక్ష 50వేల రూపాయలను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాజమణిఅంతయ్య దంపతులు ఆలయాన్ని గ్రామస్థులతో కలిసి సందర్శించి ఆ గ్రామ సర్పంచ్,గ్రామస్థుల ఆద్వర్యంలో ఆలయానికి విరాళం నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయాలు,గ్రామ ప్రజల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపసర్పంచ్ దంపతులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెట్టం రాధచంద్రశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పెట్టం సుధాకర్,నారాయణ,వేణు,లచ్చన్న,మని చరణ్,రంజిత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :జిల్లాలోని 18 ఏళ్లలోపు పిల్లల కోసం ఈ నెల 20వ తేదీన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్వో) రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి(జిజిఖనా)ఆవరణలో శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి,వారికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా శారీరక ఎదుగుదల తక్కువగా ఉండటం,వయసుకి తగ్గ బరువు పెరగకపోవడం,ఆహారం తీసుకుంటున్నప్పుడు లేదా శ్వాస పీల్చుకోవడంతో ఇబ్బందులు పడే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే నడిచినప్పుడు,మెట్లు ఎక్కినప్పుడు త్వరగా అలసిపోవడం,పెదవులు లేదా గోర్లు నీలం రంగులోకి మారడం వంటి లక్ష ణాలు ఉన్న చిన్నారులను వెంటనే ఈ శిబిరానికి తీసుకురావాలని కోరారు.పుట్టిన పసికందుల నుండి 18 ఏళ్ల వయస్సు గల వారు ఎవరైనా ఈ వైద్య పరీక్షలకు అర్హులని,గతంలో గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ అయిన వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని రాజేందర్ తెలిపారు.నిపుణులైన వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్సపై సూచనలు ఇస్తామని,జిల్లాలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన ఎన్నికలు

ప్రజాపక్షం/నందిపేట్ :నందిపేట్ మండలం లో 42254 ఓట్లు ఉంటే అందులో 33258 ఓట్లు పోలయ్యాయి. 78.71 శాంతి పోలింగ్ నమోదైంది. నందిపేట్ మండలం కంఠం గ్రామంలో డ్రాలో సాయినాథ్, ఎంట ఇంద్రుడుకు 711 సమానం ఓట్లు రాగా డ్రాలో సాయినాథ్ పేరువచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి జాన్ విల్సన్ తన తీర్పు చెప్పి సాయినాథ్ గెలిచినట్లు ప్రకటించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## చలితో ఎదగని నారుమడి



ప్రజాపక్షం/నందిపేట్:నందిపేట్ మండలంలో చలి ఎక్కువగా ఉండడంతో నారు మడి ఎదగడం లేదు. కొందరు రైతులు 15 రోజుల క్రితం నారు పోశారు. అప్పుడు అంతగా చలి లేకుండే. నారు మళ్ళు పసుపు రంగులోకి రావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. జింక్, శాప్ పురుగు మందులు కలిపి పిచికారి చేస్తున్నారు. రోజు ప్రొద్దున, సాయంత్రం వేడి నీళ్ళు పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు. నాట్లు వేయాలంటే మరో 15 రోజులు పడుతుందని రైతులు అంటున్నారు. ఈసారి దిగుబడి ఏవిధంగా ఉంటుందో చూడాలి.

## మాగి గ్రామసర్పంచ్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ సర్పంచుగా ఎన్నికైన సుమిత్ర శ్రీనివాస్‌ను మాజీ జెడ్‌పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి గురువారం శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మీకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. సమష్టి కృషితో మెల్లకుంటతాండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాగి గ్రామపెద్దలు, నాయకులు,ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ డీలర్స్‌కి ట్రైనింగ్



ప్రజాపక్షం/మోర్తాడ్:మోర్తాడ్ మండలంలోని రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు నేరుగా యూరియా మొబైల్ బుకింగ్ ఆప్ ద్వారా రైతుకు కావల్సిన యూరియాను బుక్ చేసుకొని తీసుకునే విధంగా మోర్తాడ్ రైతు వేదిక లోఏఇఒ లకి, అలాగే ఫర్టిలైజర్ డీలర్స్‌కి ట్రైనింగ్ ప్రోగ్రామ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో ఎఒ హరీష్ కుమార్, ఎఇఒ లు శ్రీలత, రంజిత్, లకపతి, సిఇఒ లు కాశీరాం, రఘు, ప్రైవేట్ డీలర్స్ సునీల్, శ్రీనివాస్, మల్లేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ర్యాలీ

### డివిజన్ కార్యదర్శి భూమయ్య




ప్రజాపక్షం/బోధన్:వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ర్యాలీ జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి భూమయ్య పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణం ఎల్‌బిఎస్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి బోధన్ డివిజన్ కార్యదర్శి నడిపి భూమయ్య మాట్లాడారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళ పూర్తి అవుతున్న సందర్భంగా బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని డిసెంబర్ 20వ తేదిన ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సంఘాల నాయకులు బుద్ధి జీవులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ హాజరై ర్యాలీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సెక్రెటిరియల్ సభ్యులు జెవి చలపతి రావు, పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న ముఖ్య వక్తలుగా హాజరవుతారన్నారు. రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలని నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎల్ చిన్న పర్వయ్య, పిరొల్ల పోశెట్టి, గౌతం కుమార్, నాయకులు ఎస్ సుధాకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ సర్పంచ్‌గా భోగ ఆనంద్ ఎన్నిక



ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో పోలింగ్ ఉదయం ఏడు గం టల నుంచి ఒంటి గంట వరకు ఓటర్లు తమ ఓటు హ క్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చో టుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మోర్తాడ్ గ్రామంలోని ఓటర్లు ఉదయం నుంచి చ లిని సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మో ర్తాడ్ గ్రామ సర్పంచ్‌గా భారీ మేజార్టీతో భోగ ఆనంద్ ఎ న్నికైనట్లుగా బుధవారం రాత్రి ఎనిమిది గంటల 45నిమిషాలకు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ప్రజలు సంబరంతో టపాకాయలు కాలుస్తూ కేరింతలు కొడుతూ సర్పంచ్‌గా ఎన్నికైన భోగ ఆనంద్ ను పూలమాలలతో ప్రత్యేక వాహనంపై డప్పు, వాయిద్యాలతో అనేక మంది గ్రామస్తులు గ్రామంలో ఊరేగింపు తీ శారు. అనంతరం సర్పంచ్ భోగ ఆనంద్ మాట్లాడు తూ.. మొన్నటి వరకు తన సతీమణి భోగ ధరణి, సర్పంచ్‌గా ఉండి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి దిశలో నడిపించిందని నేను కూడ ఇప్పుడు మోర్తాడ్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామస్తులు తనకు ఎళ్లవేళలలో అండగా ఉండి తమ తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎంతో రాత్రి అయినప్పటికీ కూడా వృద్ధులు, యువకులు, సర్పంచ్‌గా ఎన్నికైన భోగ ఆనంద్ ను అందరూ కలిసి గ్రామంలో ఊరేగింపు తీసి తమ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# గంగామాత ఆలయ ఐదవ వార్షికోత్సవం



ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో గంగామాత ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గంగామాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ ఆడపడుచులందరూ కలిసి సమర్పించిన గంగా హారతి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో గంగపుత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పురముల హనుమంతు దంపతుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ తన సొంత నిధులు లక్ష రూపాయాల వ్యయంతో నిర్మించిన గంగామాత ఆలయ షెడ్డును ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఆయన చేసిన ఈ కృషిని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతును, ఉప సర్పంచ్ నంద కిషోర్‌ను, వార్డు సభ్యులను గంగ పుత్ర సభ్యులు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు మంగలపాటి లింగం, ఉపాధ్యక్షులు నండకి సాయిలు, సెక్రెటరి బూర్గం శంకర్, కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై ఇరుక్కున్న ట్రక్కు..ట్రాఫిక్ జామ్



ప్రజాపక్షం/ఎడపల్లి:బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ వద్ద గురువారం భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న ఒక ట్రక్కుపై ఉన్న రాడ్‌లో ఇరుక్కుపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో బోధన్‌నిజామాబాద్ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు పత్తి గింజలతో వెళ్తున్న ఒక భారీ ట్రక్కు రైల్వే గేటును దాటే క్రమంలో గేటుపై ఉన్న రాడ్‌లో ఇరుక్కుపోయింది. సాధారణంగా ఈ మార్గంలో భారీ వాహనాలు వెళ్ళకుండా నిరోధించడానికి ఈ రాడ్‌ను ఏర్పాటు చేశారు. అయితే ట్రక్కు డ్రైవర్ నిబంధనలను ఉల్లంఘించి ముందుకు వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఇదే ప్రాంతంలో గత కొద్దిరోజుల క్రితం కూడా ఓ భారీ వృక్షంతో వెళ్తున్న ట్రక్కు ఇరుక్కుపోయి ట్రాఫిక్ జామ్‌కు కారణమైంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలని, వాహనదారులు నిబంధనలను తప్పక పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణిచేటప్పుడు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 20న జాతీయ మెగా లోక్ అదాలత్

### నిజామాబాద్ పోలీసు కమిషనర్ వెల్లడి



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :రాజీ మార్గమే రాజ మార్గమని ఈనెల డిసెంబరు 21న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య పిలుపునిచ్చారు. జాతీయ లోక్‌అదాలత్‌లో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలను సులభంగా పరిష్కారం పొందవచ్చని అన్నారు. కావున లోక అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగపరుచుకోవాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సహకారంతోనే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :ప్రజల సహకారంతోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, శాంతి భద్రతల కోసం కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు ఎనలేని కృషి చేయడం జరిగిందని, నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. గురువారం నిజామాబాద్ పోలీసు కమిషనర్ ఒక ప్రకటన ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోగ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యులు వెలువడిన నాటి నుండి డిసెంబరు 17 వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసిన అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజలందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జిజిహెచ్‌లో స్పెషల్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్ అవగాహన

ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :హఠాత్తుగా గుండె ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ తో ప్రాణాలను కాపాడవచ్చునని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ అన్నారు. గురువారం 25 మంది స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా జిజిహెచ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, సిపిఆర్‌ను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హఠాత్తుగా గుండె ఆగిపోయిన సమయంలో ప్రాథమిక జీవన రక్షణ చర్యలు, సమయానికి సరైన విధమైన సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ శిక్షణ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉందని, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, సమర్థవంతంగా స్పందించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆర్ఎంవో డాక్టర్ సాయిరాం, ఎస్‌పిఎఫ్ ఏఎస్ఐ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు

ప్రజాపక్షం/బోధన్:రానున్న సంక్రాంతి పండగను పురస్కరించుకొని పతంగులు అమ్మే వ్యాపారస్తులు చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకోబడతాయని బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ సూచించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు పతంగుల అమ్మే దుకాణాల యజమానులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. చైనా మంజా వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, గాలిపటాలు ఎగిర వేసేవారు ఎవరైనా చైనా మంజా వాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా శివపార్వతులు కళ్యాణం

ప్రజాపక్షం/బోధన్:బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని గురువారం ఆలయ ఈఓ రాములు ఆధ్వర్యంలో అర్చకుల మహేష్ మహారాజ్, శివ కుమార్ మహారాజ్ ల మంత్రోచ్ఛారణలతో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సృజన్, భక్తుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఖరీఫ్ సీజన్‌కు రైతులను సన్నద్ధం చేయాలి: కలెక్టర్

అయిల్‌పామ్ ప్లాంటేషన్ ఆశించినంత చేయకపోవటంపై అధికారులపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో ఈసంవత్సరం 6500 ఎకరాల లక్ష్యానికి 2998 ఎకరాల్లో సాంక్షన్‌కు 1536 ఎకరాల్లో మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేయటంపై జిల్లా కలెక్టర్ హైమావతి అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో అయిల్ ప్లాంటేషన్ ఆశించినంత స్థాయిలో పూర్తి చేయకపోవటంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తయినందున రైతులు రబీ సీజన్‌కు సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలిసి అయిల్‌ఫామ్ సాగు చేయటానికి ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని ఆదేశించారు. గురువారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని



ఉద్యానవన, అయిల్‌ఫైడ్, మైక్రోఇరిగేషన్ కంపెనీ అధికారులతో అయిల్‌ఫామ్ సాగు పెంపుపై జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 13576 అయిల్‌ఫామ్ ప్లాంటేషన్ జరిగినట్లు తెలిపారు. ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్‌గా తీసుకొని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి మీకు ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని, ప్రతిరోజు పనితీరును పర్యావేక్షణ చేయాలని డిఎచ్‌ఓ సువర్ణని ఆదేశించారు.గ్రామాల్లో సమావేశాల్లో రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు, అయా జిల్లాలో అయిల్ ఫామ్ సాగుచేస్తున్న వ్యవసాయక్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అడ్మినిస్ట్రేషన్‌శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చేయాలని తెలిపారు. అలాగే డ్రిప్ డిడి సైతం కట్టించి డ్రిప్ పెట్టించాలని తెలిపారు. అయిల్‌ఫామ్ సాగు లాభాదాయకం అని రెండు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని, మూడవ సంవత్సరం నుండి అయిల్‌ఫామ్ గెలలు వస్తాయని నాలుగోసంవత్సరం నుండి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలన్నారు. ఆయిల్‌ఫామ్ కర్మాగారం మన జిల్లాలో ఉన్నందున ఎక్కువ మొత్తంలో అయిల్‌ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధులో నిర్లక్ష్యం భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతల ధర్నా



**ప్రజాపక్షం/ సిద్దిపేట:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై అక్రమంగా తప్పులు కేసులు పెట్టినందుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినందుకు..పదేండ్లుగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడినందుకు బిజెపి జిల్లా కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి బిజెపి జిల్లా కార్యాలయం ముట్టడికి యత్నించారు. పోలీసులు కాంగ్రెస్ నేతలను అదుపుకొని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడి,ఐటి లాంటి సంస్థలను వారి సొంతసంస్థలుగా మార్చుకొని వాటితో ప్రతిపక్ష నేతలను ఇబ్బందిపెట్టటానికి వాడుకుంటూ ప్రభుత్వ సంస్థలను బిజెపి దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. కేంద్రం ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే కాంగ్రెస్ మరింత తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు తాడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, సూర్యవర్మ, బుచ్చిరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, సర్దార్‌ఖాన్, మోహన్, శ్రీధర్. రాజశేఖర్‌రెడ్డి, ఆజాద్, ఎల్లవ్వ. వంగరి నాగరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని గాగిళ్ళాపూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎర్రల జానకి రాజు ఎన్నికైన సంధర్భంగా గురువారం స్థానిక ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన సర్పంచ్,ఉప సర్పంచ్‌లను అభినందించి శాలువాతో సత్కరించారు.వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మెన్ పులి కృష్ణ,శ్రీనివాస్, ఒకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి ఒకరు మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బైకని శ్రీనివాస్ (38) ప్రైవేటు డ్రైవర్ గా పని చేసేవాడు. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్దే ఉంటున్నాడు. కాలు విరిగిందని ఏ పని చేయలేక పోతున్నానని తరచూ ఇంట్లో బాధ పడుతుండేవాడు. మనస్తాపం చెందిన అతను జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో నుంచి పోయి వద్దకు వెళ్లాడు. పురుగు మందు సేవించి అవస్థ పడుతుండగా స్థానికులు గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య ఎలీషా ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పొన్నాల ఉప సర్పంచ్ సృజన సంపత్‌కు సన్మానం

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా పొన్నాల గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన దారబోయిన సృజన సంపత్ యాదవ్‌ను గురువారం సిద్దిపేటకు చెందిన మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. సృజన సంపత్ యాదవ్‌ను సన్మానిస్తున్న మిత్రులు ఓటు హక్కు వినియోగించుకున్న తీరికే తీర్పు ఇచ్చారని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మిత్రుడు ఉపసర్పంచ్‌గా ఎన్నిక కావడం చాలా సంతోషం అని, పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని, పనులు నిర్వహిస్తనని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గీతాం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సత్యయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార గీతాన్ని స్వయంగా రచించి, స్వరకల్పనా సమకూర్చిన. గీతా ఆవిష్కరణ జిల్లా పరిషత్ పాఠశాల ముస్లాపూర్ ప్రాంగణం లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాల లో కొనసాగుతున్న ప్రత్యేక కార్యక్రమల గురించి వివిధ పాఠశాల లకు ప్రచారం కొరకు వెళ్ళినప్పుడు మాట రూపం లో చెప్పటం కంటే అదే పాట రూపం లో వినిపిస్తే బాగుంటుంది అనే ఆలోచన తో నేను ఈ గీతాన్ని రాయటం జరిగింది అని తెలిపారు. పదవ తరగతి పాస్ అయ్యేక ప్రతి విద్యార్థి మా కళాశాల లో చేరాలని ముస్లాపూర్ పాఠశాల విద్యార్థుల ను కోరారు. మీ ఆవరణలో మీ ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీద పాట ఆవిష్కరణ చేయడం సంతోషకరమన్నారు. ప్రధానో



పాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ, ఇలాంటి సృజనత్మక ఆలోచనలు గల వ్యక్తులు అరుదుగా సమాజం లో ఉంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ సత్యయ్య హిందీ అధ్యాపకులు అయినప్పటికి ని కళాశాల అభివృద్ధి కి ఉపయోగ పడే విదంగా తెలుగు లో పాట రాసి స్వరకల్పన సమాకుర్చటం అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు సి నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, జనార్దన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టియూ నూతన క్యాలండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మెదక్:** ఎస్టియూ మెదక్ జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్,జిల్లా విద్యాధికారి విజయ ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ఎస్టీయూ సంఘ బాధ్యులు పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించడం కోసం సహకరించినందుకు అభినందనలు తెలియజేశారు. జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ, వచ్చే పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమ లో రాష్ట్ర బాధ్యులు పోచయ్య,ఎర్ర రాజు జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య జిల్లా బాధ్యులు నర్సింగ్, భూపతిగౌడ్, బాలకృష్ణ, శివ ప్రసాద్, వేణుగోపాల్, గౌరై శ్రీనివాస్, అరుణ్ కుమార్, దుర్గారాములు, ఎల్లం, బాలమల్లేష్, రావి నాయక్, సర్వాగౌడ్, శ్రీకాంత్, రాజు, ప్రేమ్ కుమార్, నారాయణ, మహేశ్వర్, రవి, మహేష్, జబ్బార్, మహేష్ చారి, శ్రీనివాస్, నర్సిములు, గోపాల్, వసంత్,ఆయాజ్ మెదక్ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేసిన అందరికీ అభినందనలు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్:**పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులకు, ఎన్నికల విధులలో పాల్గొన్నా ఉపాధ్యాయులకు, పోలింగ్ సిబ్బందికి, పోలీస్ శాఖకు అందరికీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందనలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని అన్నారు.జిల్లాలో మొత్తం మూడు దశల్లో జరిగిన పోలింగ్ ను కలుపుకొని 89 శాతం ప్రజలు పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొని జిల్లాను రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలపడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎన్నికలు విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈనెల 22వ తేదీన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకరా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో 40 శాతం సర్పంచ్‌ల గెలుపు

**ప్రజాపక్షం/మెదక్ :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచ్ లు గెలవడం గొప్ప విషయమని, వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మేమే బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని, ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పల్లె ప్రజలు దిమ్మ తిరిగే తీర్పు ఇచ్చారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎద్దేవా చేశారు. మెదక్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ ల సన్మానం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లికార్జున్ గౌడ్ లు పాల్గొన్నారు. గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను మాజీ మంత్రి హరీష్ రావు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు పోటీగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మామూలు విజయం కాదన్నారు. ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్ లు 80 నుంచి 90 శాతం గెలుస్తారని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచ్ లు గెలవడం గొప్ప విషయంగా చెప్పారు. అంటే ఇది దేనికి సంకేతమని..? ఒకవైపు రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగి, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ జిల్లా జిల్లాలు తిరిగిండని, అయినా కూడా జనం బండకేసి కొట్టారన్నారని విమర్శించారు.

## అనుమానాస్పద వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ శివారులోని పొపురాల గుట్ట వద్ద గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు పది రోజుల క్రితం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. అటుగా వెళ్లిన గ్రామస్తులు చెట్టుకు వేలాడుతున్న కుళ్లిపోయిన మృతదేహం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ గాలయ్య తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు ముసలాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్ గా గుర్తించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో మొదటి విడత తన స్వగ్రామానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారని స్థానికులు తెలిపారు. అతని మృతికి గల కారణాలు తెలియాల్సిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.